## పోట్ల గెలవాలని..

# కాలినడకన భద్రగిరికి..

### ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు అజ్మీర సురేష్ ఆధ్వర్యంలో ప్రయాణం

**శామ్, మార్చి31(కెరటం ప్రతినిధి)**

మాజీ ఎమ్మెల్సీ టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందాలని కోరుకుంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ఎస్‌యూఐ నాయకుడు అజ్మీర సురేష్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి పురస్కరించుకొని భద్రాచలంలో జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవాలనికి కాలినడకన ప్రయాణమయ్యారు. వారితో పాటు వారి మిత్రులు కూడా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత భద్రాచలం దేవస్థానానికి బిఆర్ఎస్ (టిఆర్ఎస్) ప్రభుత్వం ఏమీ చేయలేదని కనీసం ఒక్కసారి కూడా సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న దాఖలాలు లేవని. కేవలం తెలంగాణ ప్రజల సెంటిమెంటును వాడుకొని గద్దెనెక్కిన కేసీఆర్‌కి ఇకనైనా మంచి ఆలోచన వచ్చి తెలంగాణ ప్రజల అభివృద్ధిని కోరుకునే విధంగా పాలన సాగేలా చూడాలని, దేశంలో రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా, రాష్ట్రానికి భట్టి విక్రమార్క మల్లు ముఖ్యమంత్రిగా, కొత్తగూడెం నియోజకవర్గానికి పోట్ల నాగేశ్వరరావు ఎమ్మెల్యేగా కావాలని మనస్ఫూర్తిగా శ్రీ సీతారాముల వారిని కోరుకొని దిగ్విజయంగా యాత్రని ముగించుకోవడం జరిగిందని తెలియజేశారు.






## విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా..

### ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

**శామ్, మార్చి31(కెరటం ప్రతినిధి)**

ప్రభుత్వ ఉద్యోగులుగా పదవివిరమణ పొందిన విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఎల్లప్పుడూ కృషి చేస్తానని కొత్తగూడెం నియోజక వర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా శు క్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం పాల్వంచ శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్స్ భవనం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముందు ముఖ్యఅతిథి వనమాచే జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం పాల్వంచ నాయకులు చింతోజు బ్రహ్మారా వు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వనమా మాట్లాడుతూ గతంలో విశ్రాంత ఉద్యోగుల అభ్యర్థన మేరకు కార్యాలయ భవనానికి స్థలం కేటాయించా నన్నారు. ఎలాంటి సమస్యలపైనైనా తన వద్దకు వస్తే పరిష్కారానికై కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు వనమాను పూలమాల, శాలువాలతో సన్మానించారు. సమావే శంలో పశు వైద్యాధికారిగా పనిచేసి, పదవి విరమణ పొంది, విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తున్న డాక్టర్ కె.రాఘవేంద్రరావును వనమా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు అజరయ్యా, సెక్రటరీ ఆర్.వెంకటే శ్వరరావు, చింతోజు బ్రహ్మారావు, పెద్దమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ మహిపతి రామలింగం, డైరెక్టర్ ఆచార్యులు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి, కాల్వ ప్రకాశరావు, విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా జక్కుల సుందర్ వివాహ దినోత్సవం

**శామ్, మార్చి31(కెరటం ప్రతినిధి)**

లక్ష్మీదేవిపల్లి మండల కోఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్ రావు-నళిని కుమారి 25వ వివాహ దినోత్సవం వేడుకల్లో పాల్గొని జక్కుల సుందర్ రావు దంపతులకు కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు శాలువా పూల బొకేతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, వనమా రాఘవేందర్ రావు, కాసుల వెంకట్, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూగర్ చైర్మన్ ఎస్.కె అన్వర్ పాష, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, సంజయ్ నగర్ సర్పంచ్ బుక్య పద్మ, బర్ల రత్నాకర్ గాజుల సీతారామయ్య, ఐకి సత్యనారాయణ, తాండ్ర కృష్ణార్జున రావు, తుంపిరి ప్రసాద్, ఆది కోటేశ్వరరావు, తూర్పాటి రామారావు, కుమారస్వామి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.



## క్రమబద్ధీకరణ

# నేటి నుంచి అప్లికేషన్ స్వీకరణ

### కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు

**శామ్, మార్చి31(కెరటం ప్రతినిధి)**



నేటి నుంచి కొత్తగూడెం పట్టణ క్రమబద్ధీకరణ 76జీవో కట్ ఆఫ్ డేట్ 2014 నుండి 2020 వరకు గల పట్టాలకు నూతన అప్లికేషన్ స్వీకరణ జరుగుతుందని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు శు క్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నేటి నుంచి జూన్ 30వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించబడ తాయని పేర్కొన్నారు. కొత్తగూడెం పట్టణంలోని కమబద్ధీకరణ 76 జీవో నూతన అప్లికేషన్లను మీసేవ ద్వారా రేపటి నుంచి స్వీకరించబడతాయని తెలిపారు. 2014 నుండి 2020 మధ్య గల కట్టడాలకు నూతన పట్టాలు కొరకు అప్లికేషన్లు స్వీకరించబడుతున్నా యని తెలియజేశారు. గతంలో 76 జీవోలో క్యాన్సిల్ అయిన పట్టాలకు మరొకసారి దరఖాస్తు చేసుకునే అవకాశం. కావున కొత్తగూడెం పట్టణ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు కోరారు.



## రాములోరి సన్నిధిలో

# కొల్లు పద్మ దంపతులు

- దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు
- జిల్లా ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో బాగుండాలని పూజలు

**శామ్, మార్చి31(కెరటం ప్రతినిధి)**



12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే శ్రీ రాముల వారి పుష్కర మహా పట్టాభిషేకం సందర్భంగా భద్రాచలం రాముల వారి సన్నిధిలో ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షులు శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ దంపతులు పాల్గొని రామాలయంలో దీపాలు వెలిగించి పూజలు చేసారు. రామకోటి రాసి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో బాగుండాలి అని కోరుకున్నారు. ఎప్పుడూ పట్టాభిషేకంలో రామయ్యకు మాత్రమే బంగారు కిరీటం పెట్టేవారు. ఈ సంవత్సరం సీతమ్మ వారు పుట్టిన సంవత్సరం కాబట్టి పట్టాభిషేకంలో సీతమ్మకు కూడా బంగారు కిరీటం పెట్టారు. నిన్న జరిగిన సీతారాముల వారి కళ్యాణానికి ఈ రోజు జరిగిన మహా పుష్కర పట్టాభిషేకానికి వచ్చి చూసినందుకు ఆనందంగా ఉంది. ఆ రామయ్య చల్లని చూపు మన అందరి మీదా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు.

